క్లుప్తంగా

ఉత్సాహంగా వాలీబాల్ టోర్నీ



వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీరామ్మూర్తి

కోటవురట్ల : కె.వెంకటాపురంలో శ్రీ గణేష నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. శ్రీ బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో టోర్నీ నిర్వహించగా 6 టీమ్స్ ఇందులో పాల్గొన్నాయి. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ఆట స్థలంలో ఈ టోర్నీని మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. టోర్నీ కైవసం చేసుకునేందుకు క్రీడాకారులు పోటీ పడ్డారు. యువకులు, గ్రామస్తులు టోర్నీని ఉత్కంఠభరితంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో వివరిస్తున్న రీసోర్స్‌పర్సన్ శ్రీనివాసరావు

కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్న లక్ష్యాలను నాణ్యమైన బోధనతో పూర్తి చేయాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ షేక్ అల్లావుద్దీన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇంగ్లిష్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. రీసోర్స్ పర్సన్స్ వై.శ్రీనివాసరావు, జె.వి.ప్రసాదరావు బోధనాంశాలను వివరించారు. సులభరీతిలో విద్యార్థులకు ఏవిధంగా బోధించాలో వివరించారు. కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హిందీ భాషపై మక్కువ పెంచాలి

మునగపాక : హిందీ భాషపై మక్కువ పెంచాలని ఎంఈవోలు వేణుగోపాలరావు, శివ నాయుడు కోరారు. తిమ్మరాజుపేట, నాగులాపల్లి స్కూల్ కాంప్లెక్స్‌ల్లో జరుగుతున్న హిందీ శిక్షణ తరగతులను వారు బుధవారం పరిశీలించారు. 6,7 తరగతులు చదువుకుంటున్న విద్యార్థులకు హిందీపై పట్టు సాధించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణకు రీసోర్స్ పర్సన్లుగా షేక్ బాషా, అరుణ జ్యోతి, రాజరాజేశ్వరి వ్యవహరించారు.

అమరవీరుల త్యాగాలను చాటి చెప్పాలి



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎస్.రాయవరం : అమరవీరుల త్యాగఫలాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృ ప్రచారం చేయాలని కస్తూరీ భా విద్యాలయ ప్రత్యేకాధికారి జి .ఉమామహేశ్వరి అన్నారు.అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తిమ్మాపురం కస్తూర్బా విద్యాలయంలో బుధవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని చేపడుతూ అమరుల త్యాగాలను వివరించారు. నేల తల్లి ,దేశం యొక్క గొప్పతనాన్ని మరింత చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగులాపల్లి మాజీ సర్పంచ్ మృతి



మళ్ల అప్పలనాయుడు

మునగపాక : నాగులాపల్లి మాజీ సర్పంచ్ మళ్ల అప్పలనాయుడు(73) అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం సాయంత్రం మృతిచెందారు. నాగులాపల్లి పంచాయతీకి 2005–10 సంవత్సర కాల పరిమితిలో సర్పంచ్‌గా అప్పలనాయుడు సేవలందించారు. గురువారం నాగులాపల్లిలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు.అప్పలనాయుడుకు భార్య రాజేశ్వరి, ముగ్గురు కుమారులు ఉన్నారు.

గ్రామ కంఠ స్థలం ఆక్రమణ

పాయకరావుపేట : రాజగోపాలపురం గ్రామంలో వున్న గ్రామ కంఠం భూమిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకున్నారని, దానిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు యన్నం రెడ్డి లోవరెడ్డి, జె.వి.రమణారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు సర్వం సిద్ధం

- 30వ తేదీ నుంచి సచివాలయాల్లో వైద్య శిబిరాలు
- షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు
- చురుగ్గా జరుగుతున్న సర్వే
- ఉచితంగా ఏడు రకాల వైద్యపరీక్షలు
- శిబిరాల్లో ఉచితంగా మందుల పంపిణీ



గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది



సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నక్కపల్లి : ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం గ్రామాల్లోనే అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ నెల 15 తేది నుంచి గ్రామాల్లో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని గుర్తించే సర్వే చురుగ్గా జరుగుతోంది. రెండు దశల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మొదటి దశలో వైద్యులు, ఏఎన్ఎంలు, వలంటీర్లు, తమ పరిధిలో గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సర్వేచేసి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని గుర్తించి వారి వివరాలు సేకరిస్తున్నారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, టీబీ, యూరిన్ , మలేరియా, డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఆయా రోగాలతో బాధపడే వారికి టోకెన్ జనరేట్ చేస్తున్నారు. వారి మోబైల్‌లో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలి. వారి ఆరోగ్య సమస్యలను అందులో అప్‌లోడ్ చేయడంతోపాటు, వారికి గతంలో అందించిన వైద్య సేవల వివరాలు కూడా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. రెండో దశలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు. సీహెచ్‌వోలు ఆరోగ్యకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడేవారిని ఈనెల 30 నుంచి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాలకు తీసుకు రావడం జరుగుతుంది. ఈ శిబిరంలో వారి ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారు. అనంతరం వారికి అవసరమైన మందులు పంపిణీ చేస్తారు.

30 నుంచి వైద్య శిబిరాలు

ఈ నెల 30 నుంచి మండలంలో ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు సంబంధించి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ శిబిరాలను ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో నిర్వహించాలని, దీనికి సంబందించిన అన్ని ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని, అవసరమైన ఖర్చు కోసం ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసింది. ఈశిబిరంలో ఏడు రకాల పరీక్షలు చేసేందుకు అవసరమైన పరికరాలు, ల్యాబ్ టెక్నిషియన్‌ను, ఇద్దరు పీహెచ్‌సీ వైద్యులను, విశాఖ కేజీహెచ్ నుంచి మరో ఇద్దరు వైద్యనిపుణులను అందుబాటులో ఉంచుతున్నారు. నక్కపల్లి మండలంలో ఈ నెల 30న వేంపాడులో మొదటి జాస్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. గొడిచర్ల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న 21 గ్రామాలకు గాను 11 గ్రామాల్లో సర్వే దాదాపు పూర్తి కావచ్చింది. క్యాంపు జరిగే రోజుకు 15 రోజుల ముందు నుంచి సర్వే ప్రారంభిస్తున్నారు. 30న వేంపాడు, అక్టోబరు 3న డీఎల్‌పురం, 4న నక్కపల్లి, 5న రేబాక, 6న ఉపమాక, 7న బంగారయ్యపేట, 9న జానకయ్యపేట, 10న దేవవరం, 11న పెద బోదిగల్లం, 12న దొండకాడ, 16న చినదొడ్డిగల్లు, 17న నక్కపల్లి2 , 18న ఉద్దండపురం, 19న నక్కపల్లి1, 20న అమలాపురం , 21న చందనాడ, 24న రాజయ్యపేట, 25న చినదొడ్డిగల్లు 2, 26న కాగిత, 27న జానకయ్యపేట 2 , 28న దోసలపాడు సచివాలయాల్లో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతాయి.

ఏర్పాట్లు పూర్తి



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 30న మొదటి వైద్య శిబిరం వేంపాడులో జరుగుతుంది. శిబిరం నిర్వహించే తేదీకి 15 రోజుల ముందు సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేయడం జరిగింది. పీహెచ్‌సీకి చెందిన ఇద్దరు వైద్యులతోపాటు, విశాఖ నుంచి మరో ఇద్దరు వైద్య నిపుణులు ఈ శిబిరంలో అందుబాటులో ఉంటారు. అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. ఇక్కడ సాధ్యం కాని వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బాగుచేయించేందుకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేయడం జరుగుతుంది.

–డాక్టర్ జి.మురళీకృష్ణారెడ్డి, మండల వైద్యాధికారి

చీపురు పట్టిన ఎంపీడీవో



చీపురుతో చెత్తను ఊడుస్తున్న ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు

కోటవురట్ల: ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు చీపురు పట్టారు. పరిశుభ్రత అందరి బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశుధ్యం మెరుగు కోసం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మన ఇంటి పరిసరాలను మాత్రమే కాకుండా వీధుల్లో చెత్త, పిచ్చిమొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పిచ్చిమొక్కలను పీకివేశారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముగిసిన వినాయక నవరాత్రులు



కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో గణనాథునికి మొక్కుతున్న భక్తులు



అన్నసమారాధనలో వడ్డన చేస్తున్న మాజీ జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



దిమిలిలో వినాయకుని ఊరేగింపు

కోటవురట్ల: పలు ప్రాంతాలలో గణేశుని ప్రతిమలను ఘనంగా నిమజ్జనం చేస్తున్నారు. కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గణనాథుని నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అన్న సమారాధన చేశారు. మాజీ జెడ్పీటీసీ వి.వెంకటలక్ష్మి, ఎంపీటీసీ శానాపతి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రాంబాబు, వెంకటరావు పాల్గొన్నారు.

మునగపాక: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డులోని లింగరాయి గుడి కమిటీ ఆధ్వర్యంలోనూ దళితవాడలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనకు ప్రజలు తరలివచ్చారు.

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దిమిలి, కట్టుబోలు, మురకాడ, మామిడివాడ తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఊరేగించారు. దిమిలిలో వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది.

మూలపేటలో గంగాలమ్మ తల్లి పండగ నేడు



మూలపేటలోని గంగాలమ్మ తల్లి

మునగపాక: మూలపేటలో గురువారం గంగాలమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ తగు చర్యలు తీసుకుంది. కాగా అదే రోజు రాత్రి గ్రామంలో సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

పంచదార్లలో నా భూమి -నా దేశం



పంచదార్లలో మట్టి , బియ్యం సేకరిస్తున్న దృశ్యం

రాంబిల్లి : పంచదార్లలో బుధవారం నా భూమి–నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు, గ్రామ నాయకులు ఇంటింటికీ వెళ్లి మట్టి, బియ్యం ఇతర సామాగ్రిని సేకరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి



మునగపాక హైస్కూల్లో మానవహారం

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష ఈ నెల 30న మునగపాక హైస్కూల్‌లో ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బుధవారం స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. అప్పారావు మాట్లాడుతూ ఇంతవరకు గ్రామంలో నిర్వహించిన సర్వేకు అనుగుణంగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు,సచివాలయ కార్యదర్శి శివ, హైస్కూల్ ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులతో మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు.

తిమ్మరాజుపేటలో మెగా వైద్య శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): తిమ్మరాజుపేట గ్యాంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 500 మందికి ఈసీజీ స్కానింగ్ పరీక్షలు, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు నిర్వహించారు. జగ్గారావు మిత్ర మండలి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే అనుమతుల రద్దు



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

యలమంచిలి : ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని యలమంచిలి వ్యవసాయ సహాయక సంచాలకులు ఏడీఏ రవిప్రకాష్ అన్నారు. ఆయన బుధవారం మండల వ్యవసాయాధికారి మోహనరావుతో కలసి మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. పులపర్తి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణంలో ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో శ్రీ వెంకట సత్యనారాయణ ట్రేడర్స్, శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాలు తనిఖీ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు తేలడంతో షాపు లైసెన్సు 2 నెలల పాటు సస్పెండ్ చేశామని రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. లైనుకొత్తూరు, పులపర్తి, కృష్ణాపురం, తెరువుపల్లి, పురుషోత్తపురం, షేకాలీపాలెం ఆర్బీకేల్లో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

హెడ్ రెగ్యులేటర్ గేట్లకు మరమ్మతులు



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, కంపెనీ ప్రతినిధులు

అచ్యుతాపురం(అనకాపల్లి): హరిపాలెం–అందలాపల్లి హెడ్ రెగ్యులేటర్ వద్ద శిథిలమైన తలుపులను రూ. 34 లక్షలతో మరమ్మతులు చేయించారు. ఏసియన్ పెయింట్స్ సీఎస్ఆర్ నిధులతో మరమ్మతులు చేపట్టిన గేట్లను కంపెనీ ప్రతినిధులు, రైతులు బుధవారం ప్రారంభించారు.

గణపతికి 26 కిలోల లడ్డూ సమర్పణ



ఎస్.రాయవరం : అడ్డురోడ్డు గణపతికి 26 కేజీల లడ్డూను లంక వెంకటరమణ అనే భక్తులు ప్రసాదంగా అందజేశారు. ఈ మండపంలో గణపతిని నిలిపి 26 సంవత్సరాలు కావడంతో ఉత్సవ కమిటీ విజ్ఞప్తి మేరకు 26 కేజీల లడ్డూని స్వామికి సమర్పించారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పాటుపడాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నేత శ్రీనివాసరావు

మునగపాక : స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వి.వి. శ్రీనివాసరావు కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ యాత్ర బుధవారం సాయంత్రం మునగపాకకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలని చూడడం తగదన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు

ఎంపీపీ రత్నం హెచ్చరిక

నక్కపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీలు హెచ్చరించారు. బుధవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్యశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లను ఎంపీటీసీలను ఆహ్వానించలేదని, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సీతంపాలెం ఎంపీటీసీ గొర్ల గోవిందు ఆరోపించారు. కనీసం ఎన్ని మంజూరయ్యాయనే సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. ఎవరో బయట వ్యక్తులు సచివాలయాలకు వచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించిన సమావేశాలు నిర్వహిస్తున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం లేకుండా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తగదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. స్థానిక ప్రతినిధులను విస్మరిస్తే ఇకపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ రత్నం హెచ్చరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పరిపాలనాధికారి సీతారామరాజు, వైద్యాధికారి సుకన్య, ఎంఈవో నరేష్ పాల్గొన్నారు.

క్రీడల్లో పాములవాక విద్యార్థుల సత్తా



రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పూర్ణిమతో పీడీ అచ్యుతరావు

కోటవురట్ల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల్లో పాములవాక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చూపుతున్నారు. పలు విభాగాల్లో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి పాఠశాలకు మాత్రమే కాదు మండలానికీ కీర్తిని తీసుకొచ్చారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటగా తాజాగా యలమంచిలి మండలం కొత్తపేట జెడ్పీ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 బాలికల విభాగం బాల్ బ్యాడ్మింటన్‌లో పాములవాక జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కన్నూరు పూర్ణిమ రాణించి రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా హెచ్ఎం కె.వి.లక్ష్మీనారాయణ, పీడీ అచ్యుతరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచ్ సత్యవతి, కమిటీ చైర్మన్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పూర్ణిమను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా సత్తా చాటి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి



మునగపాకలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక : మునగపాక గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. మునగపాకలో హైస్కూల్‌ను ఆనుకొని రూ.4లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆమె బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పార్టీ మండల అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్, సచివాలయాల కన్వీనర్లు టెక్కలి కొండలరావు, బొడ్డేడ మహేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై వివరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి రాంబాబు

యలమంచిలి : అగ్ని ప్రమాదాలుపై ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగి ఉండాలని యలమంచిలి అగ్నిమాపకశాఖ అధికారి డి.రాంబాబు అన్నారు. బుధవారం యలమంచిలిలో కళాశాలల్లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్, గ్యాస్ ఫైరింగ్ వంటి ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఏవిధంగా ఏదుర్కోవాలి ఏవిధమైన భద్రతా నియమాలు పాటించాలో వివరించారు. ఫైర్ సేఫ్టీపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రమాదాలు సంభవించినపుడు సత్వరం మంటలను ఆర్పివేసి ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరగకుండా కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివేకానందుడికి వినతి



ఎస్.రాయవరం : కొత్తరేవుపోలవరం సచివాలయం సిబ్బంది కొరతతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామానికి పలువురు యువకులు గ్రామంలో ఉన్న స్వామి వివేకానందుకుని వినతిపత్రం ఇస్తూ వినూత్న నిరసన చేశారు. దీనిపై ఎంపీడీవో రామచంద్రమూర్తిని వివరణ కోరగా కొత్తరేవుపోలవరం సచివాలయంలో సిబ్బంది కొరత ఉండడం వాస్తవేమని, అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆలస్యం కాలేదన్నారు. వలంటీర్లు సహకారంతో ఉన్న సిబ్బంది, అవసరమయితే పక్క గ్రామ సచివాలయ సిబ్బంది సహాయంతో పనులు పూర్తి చేస్తున్నామన్నారు.

రైతుల సహకారంతో సొసైటీ అభివృద్ధి

మునగపాక : రైతుల సహకారంతో సొసైటీని అభివృద్ధి పథంలో పయనించేందుకు కృషి చేస్తున్నామని చూచుకొండ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెంటకోట హరేరామ తెలిపారు. సంఘ ఆవరణలో బుధవారం సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే సేవలను అందిస్తున్నామన్నారు. 2022–23 సంవత్సరానికి సంబంధించి రూ.9లక్షలకు పైగా నికరలాభం సాధించామన్నారు. రైతుల షేరుధనంపై 8 శాతం డివిడెండ్ అందజేస్తున్నామన్నారు. సంఘ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘ సీఈవో ఆడారి వెంకట స్వామి నాయుడు నివేదికను చదివి వినిపించారు. సర్పంచ్ దొడ్డి సూరప్పారావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, సంఘ పర్సన్లు అప్పికొండ కళ్యాణం, వెలగా దార చిన నాయుడు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు హరిపాలెం విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల హెచ్ఎం, పీఈటీ

అచ్యుతాపురం(అనకాపల్లి): రాష్ట్ర స్థాయి వాలీబాల్,త్రో బాల్, ఖో–ఖో పోటీలకు ఎంపికైన హరిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు.ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఈ క్రమంలో అండర్–17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు లావణ్య,అండర్–14 రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు ఈశ్వరి, అండర్–17 రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు చాందిని, అండర్ 14 రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలకు యమున, కుషన్ భాస్కర్‌లు ఎంపికయ్యారు. వారిని హెచ్ఎం శ్రీపాద రవి, పీఈటీ ధర్మిరెడ్డి రాజు,సర్పంచ్ ఎం.సూర్యకాంతం సూర్యనారాయణ, ఎంపీటీసీ శరగడం జ్యోతిర్మయి ప్రసాద్, పాఠశాల చైర్మన్ శివ, సిబ్బంది కె.కుమార్, గాంధీ, వెంకటేష్, భాషా, పట్నాయక్, హైమావతి, అమ్మాజి, రమణ, నూర్‌నిషా తదితరులు అభినందించారు.